భావనఋషి చరిత్ర

యక్షగానము

ఈగ్రంథము

మెదకు జిల్లాలోచేరిన శివంప్యాట కాపురస్థుండగు మ॥ పద్మ
శాలి యిప్పలపల్లి యెల్లయ్యగారి ద్రవ్యసహాయమువలన

మ॥ రా॥ రా॥ వైశ్యరత్నంబగు

చర్విరాల భాగయ్యగారిచే

రచియింపంబడియె -2-

—:0:—

కొండా వీరయ్యగారి ప్రిమియర్ ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడియె
సికింద్రాబాదు

1930

ఓం

శ్రీగిరిజావల్లభాయనమః

శ్రీభావనరుషి చరిత్రము యక్షగానము

క॥ శ్రీశివగౌరీమనోహర । వాసవనుతభక్తబృందవందితచరణా
దాసులపై దయబూనియు । యీసమయమునకృతినిఁ గతిని యికఁ బ్రోవఁగదె॥

గణపతిస్తవము దరువు - ఆది

రావయ్యా ఆదివినాయకా మమ్మురక్షించుమో గణనాయకా రావయ్యా స్వామి దేవా రాజితముగయిందు కావగ మమ్ముల కరుణగైతేరనిపుడు ॥రా॥ గజముఖదీరవపువినాయకా ప్రేమసుజనపోషకగణనాయకా గజ్జలందెలు ఘల్లుఘల్లుఘల్లని మ్రోయ గజ్జెవేల్పా నీనిందుగోరికలలరగాను ॥రా॥ అందాగనిన్న వినాయకా నేముదముతోదల్తును నిన్నికా ఆధారచక్రము ఆనందముగనున్న ఆదిగణాధిపతి ఆలస్యమేలయిందు ॥రా॥ ఉల్లమురంజిల్లమ్మికా మీపల్లవపాదములతోసకా అల్లనయిప్పలపల్లియుల్లయ్య నేలు మల్లికార్జునిసుత మామీదదయనుంచి ॥రావయ్యా॥

వ॥ యిట్లు యిష్టదేవతాభివందనంబాచరించి సకలసుకవిజనులం బ్రస్తుతిసలిపి నాయొనర్పంబూనిన భావనఋషిచరిత్రంబునకు కథాక్రమం బెట్టిదన

అప్సర రాకడ

క॥ శంకరపాపభయంకర । సంకటహరదురితనిష్కృతి జేయుమా పాం
కముగనీదుకృప యింకనునాపైన జూపుమిదో మ్రొక్కెదనే॥

దరువు - ఆదితాళం తెరలో

గంధర్వకన్య యేతెంచెనూ కడుసుందరముప్రేమమీరించెనూ గంధర్వతనయా శ్రీగంధంబు మేనబూసి సుందరీమణులుతనచుట్టూ విలసిల్లగాను సంచబాణుని చేతిచిల్కయూ శోభించు చిత్రసేనుని ముల్కయూ అంతముగ ఫాలమందు కస్తూరి బొట్టుచే సన్నని చీరపై చీరవికయు తోడగి॥గం॥

నీలమైనట్టికురులూదూసియూ వేడక నీలాలభూషణములూ దాల్చియూ కలి
కేబంగారుచామాలాబిల్లల్ల వైయు పలుకూలనమృతంబూదొలుకూచుం
డగనెవ్వరు ॥గం॥ పల్లవముఖులు పాటబాడగా సంతసిల్లి వైభవమూగా తేర
గా వల్లమలోనయిప్పలపల్లియల్లయ్యనేలు మల్లికార్జునునితన మనమూ
నదల్చుచును ॥గం॥



చెలికత్తెవాక్యం

క॥ అమ్మామెవరో మీరలు - సమ్మతిగను తెరను వెడలి సత్వరమున
పూ రెమ్మాదెల్పగ వేడెద - యిమ్మహిజనులెల్లవినగ యికమో
దముగ ॥

తెరవెడలుట దరువు - త్రిపుట

భామానే చంద్రరేఖ ॥భా॥ భామను నేను సూత్రాముని సభలోన ప్రే
మతో నాట్యము నేనాడుచునుండెడి ॥భా॥ ఇంతినే రతివల్లభుచేతిబంతినే ఇం[illegible]
లతో పూలబంతులనాడుచు సంతసముగ యీసభకే తెంచిన ॥భా॥ చె
ప్పానే [illegible]సీమవాప్పలదప్పానే యిప్పలపల్లి గంగయాల్లయాఖ్యాసి నేలు అ
మ్మరమేశు మల్లికార్జునమ్మిన ॥భా॥

క॥ కమలాక్షి వినుము తెలిపెద ॥ అమరేంద్రునిసభలో నిత్య మతివేడుక
తో క్రమమెప్పనాటలాడెటి ॥ సుమశరుచే దిల్కునమ్మ సుందర
గాత్రి॥

దరువు - ఆట

గంధర్వకన్యనే నోయమ్మా ॥గం॥ సుందరీమణులుందరుమనను సంద

ఊంపగనాట్యము సురబృందములమనసందునిక నానందమును స్ఫురియింప జేసెటి ||గం|| యింద్రుని కింపగు పగుడువడునే ||నిం|| చంద్రసూర్యులనైన క్షణమున జేతు మోహపరవశులగుణ సాంద్రలౌ మునివర్యులను నా జాలమున గరిగింపజాలుదు ||గం|| ధరలో ... శసృక యున్నసూలా ||ధ|| వరుసవావియు లేక వారల వరుసగనుమదిగ రుగజేసి... గుణతుంగ ... కేళినిత్యము గూడుచుండెటి చంద్రరేఖను ||గం|| భాసురాహ్వాటాశీతంపురీ వాసుడౌ యిప్పలపల్లి వంశ ... ల్లమాఖ్యు నేలు శ్రీశైలమల్లికార్జుని సేవదప్పక గొలుచుండెటి ||గం||

గీ|| భృగుమహారుషిపౌత్రుడు నుసమృద్ధయుశుడు భావనర్షి చరిత్రంబు భాసురముగ నాడబోయెదరనుచును నతిముదమున • దెలుపగా వస్తి యీసభా తేటపడగా||

చెలివాక్యం

గీ|| రాజివాక్షిరొసియొక్క రాకడకును • సంతసంబౌయెగా నియ్యాచరితమిపుడు చెసిరెఱ్వరు జగతిలో వాసిగాను • వారినామంబు దెలుపు మీవాంఛదీరా||

ద్విపద|| శ్రీకరంబైన భూలోకంబునందు ప్రకటంబౌ శివంప్యాటనివాసు శ్రీమల్లికార్జున సేవనెల్లపుడు తామసంబు ననమ్మిన నుల్లశిల్ల పద్మశాలీయుడిప్పలపల్లిపులుకు సంసుధర్మశాలి బాలయసుతుండైన యెల్లమాఖ్యుడతా నేపుమీరంగ పుల్లముకంజల్లనొకనాటి వేళ శ్రీకుంచు వైశ్యుం ... చెరియాలవంశ సోమ ... దాబాగయను ప్రేమతో బిలచి నవినయంబొప్పారసన్నుతిసల్పి భావనరుషికథ ప్రకృతంబుగాను రచియింపుమని తానువచియించి సంత రచియించెనికథరమిణీయముగను|| కాన్ప

క|| కృతిపతికిగ్రంథకర్తకు • సతతము శివుడిచ్చుగాక సర్వశుభంబుల్ అతివనేబోయివచ్చెద • హితమతివై సెలవునంగుమిందుని భాష్యా

దరువు - చాప్ తాళము

వందనముసభవారికందరికి పూదమున ||వం|| సందియము లేక సెలవందిన్నుడి బోయివచ్చెన ||వం|| అల్లశివంప్యాటాపురి మల్లికార్జునుడిప్పల పల్లి యెల్లమాఖ్యనేలు చెల్లెనయాలుంచుమిక ||వం||

ద్వారకుడు రాకడ దరువు - ఆది

ద్వారకుఁడను వినరా నేఁగ ద్వారపాలకుఁడరా ద్వారకుడను నేవీరవిక్రముఁడ తారహారశృంగార తేజుఁడను ॥ద్వా॥ శిష్టులెవరుగాని వచ్చిన సేవలుజేని దరా కష్టమునకనేకారణమడిగెద దుష్టులఁజూచినదును మూఁడుదునే॥ద్వా॥ సూటిగాను వినరా శ్రీశివసంప్యాటనిలయుఁడనరా సీటుగయెల్లయు నెల్లప్పు డేలెటి హాటకచేలునినాత్మలోనమ్మిన ॥ద్వా॥

గీ॥ ఈ సభామంటపద్వారమెలమితోడ ♦ గాచుచుండియునిటకగ్రి
గణ్యులెవరు వచ్చియుండినఁ బూజలువరుసఁసల్పి ♦ కారణంబారయుగ
గోరుద్వారకుఁడను॥



మార్కండేయమహాముని రాకడ

క॥ శ్రీకంఠా నినుఁదలచెద ♦ నాకొసగుమినీదుభక్తి నాగసుభూషా పా
కారిదివిజసన్నుత ♦ లోకేశ్వర గిరిజప్రాణలోలమహేశా॥

తెరలో దరువు - ఆట

శ్రీగౌరిహృదయేశ శ్రితజనరక్షక నాగకంకణభక్తపాలనా మానిమానందహృదయసఖేలనా ॥శ్రీ॥ పాకారివినుతగోపతివాహనారాధ్య లోకేశ యనిన్ను వేఁడెదా భక్తి నాకివ్వుమని చాలామ్రొక్కెదా ॥శ్రీ॥ నీలకంఠ త్రినేత్ర ఖలగోచరనీదు లీలాలెగ్గించుచుంటి నీవన్ను చాలాయముగ బ్రోవుమంటిని ॥శ్రీ॥ ధరణిశివసంప్యాటపురమందు నెలకొన్న పురహరవిను నమ్మియుంటినీ పుణ్యపురుషాయెల్లయు నేలుమంటినీ ॥శ్రీ॥

తే॥ గీ॥ ద్విజవరేణ్యులు మెవ్వరోధీని కాల ♦ కోరి సేవింతు తెర వెళ్ళి కొర
తలేక నీదు వృత్తాంతమంతయు మోదమలర ♦ యేర్పరింపుడీకృప
తోడ ముఖ్యుడు నకాను॥

తెర వెళ్లే దర్వు త్రిపుట

మానిచంద్రుడరా మానితమృకండమునకు మానిసుందరా మానిచం
ద్రుడను మహాదేవుండనా మనసున నెప్పుడు మరిమరి దలచెటి ।మా। నామ
మును వినరా మార్కండేయునికి బల్ సేమముతోగనరా కామక్రోధముల
నామమణచి డింం నమశ్శివాయయని సభినుతిసల్పెటి ।మా। భాసురాంగు
డరా శివంపాట్టుపుణ్యుని దాసుడనాగినరా యీసమయంబున నెల్ల మా
ఖ్యుని వాసిగబ్రోవగ వాంఛతో ప్రస్తుతి ॥మా॥

సీసార్ధం॥ వినుద్వారరక్షనావిధమెల్ల నీతోడ ♦ తిన్నగా దెల్పెద ధీరవృత్తి
భృగుఋషివంశమందు బుధుమృకండుండు ♦ పుట్టెను భువిజనుల్ బొగడుచుం
డ వేదశాస్త్ర పురాణవిద్యలన్నియునేర్చి ♦ వనజాక్షి యామరుద్వతిని పెండ్లా
డి అతివైభవంబున నలరుచుమనుక నాడు ♦ ।దర్వు। వ్యాసాదులానాగూడి
యూ విధిలోకము జూడా వాంఛాతో జేరరాగను భాసురముగ ద్వారపాల
కులతనిజూచి వోనుగున్నా వర్యనీదు వరసుతు లెందరనిన ॥వ్యా॥

సీసార్ధ॥ పుత్రులు లేరని పొగ వారితో దెల్ప శ్రీహరీశుని వారు చెవులుమూ
సి యెంత పాపిష్టుడవు యీమృకండుడని వెడలగొట్టగ తాను వెడలి యతడు
దుఃఖపూరితుడయ్యి దూరుచు తనవిధిని ఆశ్రమంబును జేరి అతివతోడ యా
వార్త దెలిపియు యాలోచనల జేసి దర్వు॥ యుపవాసవ్రతము సల్పిరి వృదు
పతి శేఖరునికై తపమొనరింప సాగిరీ యాపరమేశ్వరుండు యతడు ప్రత్యక్షము
య్యి తాపసభక్త నీకు తగిన వరమిత్తునని ।యు।

సీసార్ధ॥ హరహరపరమేశ యఘనాశ యీశ్వర శరణు శరణయ్య నీచరణ
ములకు దయసేయుమిక పుత్రదానంబు మాకన చిరునవ్వుతో చంద్రశేఖ
రుండు మునివర్య వినుమొక్క ముచ్చటగలదిందు వాసివన్నె యుగల్గువరసు
తుండు పదియారు యేండ్లు బ్రతుకును ధరణిలో నదయుడు మూర్ఖుండును గు
ణహీనుడు నూరు వత్సరములు నొప్పగా బ్రతుకును కోరిమి నొక్క సగొరుము
నిన పదహారు యేండ్లు బ్రతికెడి బాలుని పదయాత్మ మొసగి శిబాలునను చుఅ
డిగిన వరమిచ్చి మాన దాశి ఫ్రడ ।దర్వు। చని యే కైలాసము కప్పుడూ ము

నివర్యాదృపంతోసమునమూనిలుజేరేయంతయూ ఘనముగాగ కొన్ని దినములు గడచినపిమ్మటాను జననమొందితి వారికిజనులుల్లసిల్లాగాను ||చ||

సీసార్థం|| యీరీతిజనియించి యిలవానపదునైదు యేండ్లునవివాహంబు యేర్పడంగ జననీజనకులంతా సంతోషమునుపొంది ... వారిలడలుచుండ వారలయార్తినివారింపగానెంచి స్థిరమైనయాయువుజెందుకొరకు అడవికినేగినేపటశిలి గంబు గల్పించుకొనిపూజనల్పుచుండ యీరీతిగా నాళ్లు యేగినపిమ్మట |దర్వు| ... వచ్చియున్నా చాలాహింసాలబెట్టి నాలామునుమూగ వాతివాక్కులకుఝడియక నేఘాలానే తూర్పినిమదినీ భజనజేయామునుంటి |కా|

సీసార్థం|| భటులంతటనుతమపనిసాగనందున తమరాజుకడకేగిత త్తరముప తెలిపినయముడంతదిక్కులుభయమొంద మహిషవాహనమెక్కి మారియునాదు వద్దకేతెంచియుకడిగరంతులుసేయ ఘట్టిగాలింగంబుబట్టుకొంటి కాలుడప్పుడునన కాలపాశముపైన హరహరరక్షింపుమనుచు వేడ ఘటఘట లింగంబుబగిలిశ్రీశివుడంత ప్రత్యక్షమైయముని బారదోల శంకరుగనియేను సన్నుతిసల్పిన |దర్వు| అల్లాదివెనలివేప్పా నూర్కలంకాసివ్వా చల్లగావర్ధిల్లామనేను వుల్లమలరంగయిప్పలవల్లి ...నేలూ మల్లికార్జునునాదుమక మూనననమ్మియుంటి ||అల్లాదివేన||

దరువు - ఆది

మునికుల... పూర్ణచంద్రుడామృకండమడుద్భవ... సూనుడ ఘనతదకీర్తి ... ధ్యానసమ్పత్తిబోధసుతను నేనిక |ము| నిండూవేడూకమదిగైతేరగా ...కుండలీభూషణునికొక్కలూరగాయం హజతురగు హ్యాగ్నిమండలి... చంద్రకిరణప్రచండతేజుడను|ము| అష్టాంగయోగములసాధించితీ ఏకః ...పంచాక్షరినేజపించితే కష్టమునకప్రాణయామ ప్రత్యాహారమిష్టముతో నేసలనర వేర్చితి |ము| మాటికిసజ్జనులాగోష్టిగోరెదా శివం ప్యాటానిలయూనినిత్య బాడెదా నీటుగవెల్లయ్యనిలపోషించేటి హాటకచేలునినాత్మలోదలచెద ||ము||

ద్వాంభునికి మార్కండేయునికి వాదం దర్వు ఆది

ద్వా|| వందనము దెమునివర్యనీదుపద వనజములకు సత్పెద నేమా సందే
హింపకసరగుననీవెన లంవిచ్చియునీదయజూడూ ||వంద||

మా॥ ఆశీర్వాదమునిస్తి నిద్వారక అనంతముతోగైకొనుమీ ధ్యానము
యమునొకకోరిక గలిగియు యిటువస్తిని తెల్పెదవినుమీ ।అ।
ద్వి॥ మునినాథా యూతని వెట్టిదోకా వినుసిపుణి వేడుకతోనూ అను
మానింపక తెల్పుడి నేసిర సావహించి నెర వేర్చెదనూ
మా॥ వర బ్రాహ్మణులను బిలిపింపుము సత్వరముననీవింతటితోనూ కర
ము పుత్రకామేష్టియజ్ఞమును కడుముదమున జేయగలను
ద్వి॥ హాటక చేలుని నాత్మలోనమ్మియు అవనిసురుల శోధించెదనూ
నీటుగ యెల్లయనేలువారు మీ మాట నప్పజాలను నేనూ

వ॥ ఇటుల ద్వారకుడు మార్కండేయునివద్ద సెలవుగైకొని బ్రాహ్మణు
లకై వెదకుచువచ్చుచుండ

బ్రాహ్మణులు రాకడ దరువు

భూసురుడను వినరా నేనికి పుణ్యవంతుడనురా కాసుపీసమున కాస జెంది
నే వాసిగ జనులకు జోస్యము చెప్పెద ।భూ। వేదము నేర్చితిరా శాస్త్ర భేద
మెరింగితిరా వాదము జేసెటివారలందరిని కాదంచి చెటికుడను రా నే
భూ। మారసుందరుడరా నే కడుపార భుజించెదరా పూరుణాయులాశీయా
లుపప్పు గారెలు నేతిబూరెలు భుజించెడి ।భూ। సత్యము నమ్మితిరా నే వాస
త్యము కోర్వను రా నిత్యము యెల్లయనేలు పరమశివు నత్యంతము నా యాత్మ
లో నమ్మిన ।।భూసుర॥

కందార్థం॥ కాసిచ్చిన గ్రహచారము వాసిగ నే జెప్పువాడ వసుధాస్థలి
లో యీనముయ మెవ్వరడిగిన రాసుల గణితంబు మేము ।ద। తాసీ మొదలు
గనూ వ్రాసియు లెక్క చేసి గ్రహములనూ మానార్థ ములభుక్తి మరిమారి
శోధించి వాసిగ చెప్పెద వారివారికి మేము ।రాసి।

వ॥ ఇట్లు బ్రాహ్మణుడు వచ్చినంతలో ద్వారకుండేమనుచున్నాడు

క॥ దండము భూసురపుంగవ ♦ దండము విద్యావిశారదా సికిపుడుగా నిం
డుము వేంబుతో నిను మార్కండేయుడు బిల్చెనుమ్మి కదలిటు రంతీ

యీ రీతిగా ద్వారకుండు విన్నవించిన బ్రాహ్మణోత్తముడు తనకో
మారులం జూచి యేమనుచున్నాడు

క॥ వాగీపుల్లంభొట్లూ ♦ యేరా యెటుబోయెనిపుడు యొకంబొట్లూ
ద్వారకుడు బిల్వవచ్చెను ♦ రా రా మార్కండమహాని రమ్మనె పదరా

వ॥ యిటుల బ్రాహ్మణులువచ్చి మార్కండేయునకు వందనం బొనరించి యేమనుచున్నారు

బ్రాహ్మణులకు మార్కండేయునకు వాదం దరువు ఆది

బ్రా॥ మమ్మెందుకని మీరు మరి వేగబిల్చితిరి మౌనిచంద్రా వేగసమ్మ
తితో అట్టిసంగతి దెల్పవే మౌనిచంద్రా

మా॥ ఘనమైన నాకకోర్కెగలిగె నాకిప్పుడు భూసురాగ్రణి మీతో
పనిబూని వినిపింతు పరగ యీవిధ మెల్ల భూసురాగ్రణి

బ్రా॥ యెటువంటి కార్యము యెంతయు నావశ మౌనిచంద్రా మీరు
తటకూనదయచేసి త్వరగ దెల్పుడి మాతో మౌనిచంద్రా

మా॥ పుత్రకామయిష్టి ప్రాపితి సేయగ భూసురాగ్రణి నాకు పుత్ర
సంతతిగన వాంఛగలిగెనయ్యా భూసురాగ్రణి

బ్రా॥ ఆలాగైన నాకు ఆనందమాయెను మౌనిచంద్రా భువి ఫాలలో
ఘనభక్త బ్రహ్మచారివి నీవు మౌనిచంద్రా

మా॥ యేమేమి గావలెనో యజ్ఞసామాగ్రులు భూసురాగ్రణి యింకనే
మాముదప్పక ప్రేమతో దెల్పుమి భూసురాగ్రణి

బ్రా॥ క్రమమెప్పమాకు గుండములు ద్రవ్యంబు చూడి మౌనిచంద్రా వే
గ సమిధేలు నాజ్యంబు సమకూర్పుమిప్పుడు మౌనిచంద్రా

మా॥ ఆలాగె వస్తువులన్ని సమకూర్చితి భూసురాగ్రణి స్వామి యిలలో
యెల్లయు సేలు యీశౌనిసాక్షిగ భూసురాగ్రణి

బ్రా॥ వ॥ మునివర్యా అటులైన మహాసంతోషము హోమ
ము సేయ మంత్రములను చెప్పుచున్నాను వినుము

మా॥ వ॥ స్వామీ విధివిధానముగా పుత్రకామేష్టి సచేయింపుము

బ్రా॥ భూస్స్వాహా-భువస్స్వాహా-సువస్స్వాహా- భూర్భువస్సువస్స్వాహా-ప్రజాప
తయే దన్నమమ-అగ్నె బలిందదాతి- ఆజ్యము ఆరుమారులు స్రుక్స్రువముల
తో వేల్చుము-దక్షిణ స్త్రగుస్తిర్య-వ్రిగగ్రిణతీచిరయేన్నమమ. మంత్రము
లు-సూర్యాయస్వాహా-చంద్రాయస్వాహా- అగ్నయే కవ్యవాహనాయస్వా
హా యింద్రాయస్వాహా యమాయస్వాహా వరుణాయస్వా-కిన్నరాయస్వాహా
పశుపతయేన్నమమ

సంధి వ॥ యిటుల పుత్రకామేష్టి యజ్ఞము విధివిధానముగా గావించిన

అట్టి యజ్ఞకుండమందుండి యగ్నివలె తేజరిల్లుచు నిద్దరు బ్రాహ్మణబాలురు వెడలివచ్చిరి ఆశ్చర్యమునొందిన బ్రాహ్మణులు సంతోషించి మార్కండేయుని దీవించి వెడలిపోయిరి యిటుల కొన్ని దినంబులు గడచిన పిదప



భావనరుషి - పంచపుటి రాకడ

ఉ॥ మ్రొక్కెద శ్రీపతిసుతకు ♦ మ్రొక్కెద శారదదేవి భర్తకున్ ♦
మ్రొక్కెద పార్వతీసుతకు ♦ మ్రొక్కెద నాకపురీనివాసులన్ ♦ మ్రొ
క్కెద నా ఘనసజ్జనుల ♦ మ్రొక్కెద నారదవాల్మికాదులన్ ♦ మ్రొ
క్కెద నా గురుసద్గురుని ♦ మోదముతో ర్వగ నాయనంబునన్.

కొరలో దర్వు ఆట.

శ్రీశైలవాసా ఆశ్రితజనరక్షక - వామదేవా - సోమశేఖర నీకిదె శరణు శరణుస్వామి - వామదేవా - అంగభస్మవ్యాఘ్రచర్మాంబరాధార - వామదేవా - గంగాధర నాగకంకణశోభిత - వామదేవా - నీలకంఠ త్రినేత్ర నిఖిలలోకేశ్వర - వామదేవా - భక్తపాలిటిదొరవయ్యు పాలింపరాదయ్యా వామదేవా - హాటకచేలా నిన్నభినుతిసల్పెదము - వామదేవా - శివంస్వాకే శిముప్పాళపల్లి యెల్లపాలపోష ॥వామ॥

ద్విప-క॥ వరుగున పుండరీయుమీరలు ♦ హావభావములనిశ [illegible]
శ్చర్యంబో ♦ తెరవెడలిమీరు మముచ్చట ♦ నరగున [illegible]
సభ మెచ్చగను.

తెరవెళ్లె దరువు

పంచాపుటిభావనరుషులమురా - ద్వారాకమేము - పంచాభాణూని తేజులమురా॥ పంచభూతాత్మలు పంచతన్మాత్రిలు - మెంచిమెరిగిసాధించినవారము ॥పం॥ అజ్ఞానరహిత సుమ్ముగనరా - మార్కండునివలన - యజ్ఞామంతుదయించినవారమురా - సుజ్ఞానంబున సురగురునాజ్ఞచే - ప్రజ్ఞగలిగియిల ప్రిబలినవారము ॥పం॥ వాసికెక్కినవారలమురా - శివంప్యాటపురీనీ - వాసునెప్ప్వాడునల్పేదమురా - భాసురయిప్పలపల్లిమెల్లయును - యీపమయంబున- యికరక్షించెటి ॥పం॥

భా-ద్విపద॥ ద్వారక వినర యీశ్వరద్విజులలోన-వరమునిమార్కండ వరుసుతానపుడు-యింపుగపుత్రికామేష్టియజ్ఞంబు-వాలాయముగ జేయ వరుసగానందు - జననమొందితి మోరిజనులుల్లసిల్ల - అనలతేజముకన్న అతిసుందరులము - భావనుడునాపేరు పరగమాయన్న - సావధానియితండు సరసుపంచపుటి - దుష్టదానవులను దునుమాడిముందు - సృష్టికిపత్రిసృష్టి సృజయించెదమురా.

పంచపుటి భావనరుషి దరువు ఆది.

పం॥ పంచపుటినాతు దేయుడనురా - ద్వారాకవినరా - అంచీతమైన తేజుడనురా - మించిమించిథళికించుఆయుధము- లంచితముగధరియించినవాడనే ।పం।

భా। భావనరుషినీనేనువినరా - వోహోరిద్వారక భావజుకన్నసుందరుడరా - యీవసుథను దైత్యావళిద్రుంచియు- దేవతులచె బల్ దీవెనబడసెద ।భా।

పం। పంచాశకములము లూముందుగాంచీ - నిష్టయునిలిపీ - పంచారంగూలతపముమించీ - అంచితమొప్పగ అవనిజనులకూ - మంచిగుణము బోధించెటివాడను ।పం।

భా॥ యెల్లాలోకములాశిష్టుడనురా - యిప్పలపల్లీ- యెల్లయ్యనేలుదునిత్యమునురా - కల్లగాదునాయుల్లమునందున మల్లికార్జునుని మరిమరి దలచెటి ।భా।

వ। యిటుల పంచపుటి భావనరుషులరుదెంచిన మార్కండేయుం చునుచున్నాడు.

పంచపుటిభావనరుషికిన్ని మార్కండేయునికిన్ని
వాదం-దర్వు-ఆట

మా॥ తనయులు - యిటురండీ మోదమునా ॥త॥ తనయులారారండి నాకడ త్వరితమానంగతులుమీకిక - వినగదెల్పెద శేముకలరగ - ఘనము నందనుమాన మొందక ॥త॥

కొడు॥ వందనంనాయన్న నీకిపుడూ ॥వం॥ వందనంతండ్రినీపాదారవిందములకర్పించువారము-యిందుసేఖర భక్తమణి మమ్మెందుకనియిటుబిల్చితి వో కా ॥వం॥

మా॥ చల్లగావర్ధిల్లుడిమీరూ ॥చ॥ చల్లగావర్ధిల్లి పద్మశాలులైతె మీరయి తేముందుకు - యెల్లలోకములందుకీర్తి-ని- యేపుమీరవహింపుడింకను ॥చ॥

కొడు॥ మీరలూవచియించీవతీరూ ॥మీ॥ మీరలునువచియించినట్టుల మేరలేక చరింతుమీధర - కారణంబది యే మొమాపై కరుణతోడను విన్నవించుడి ॥మీ॥

మా॥ కల్లలూబల్కగబోకు డెపుడూ ॥క॥ పుల్లమునురంజిల్ల పార్వతి వల్లభునిభజియించియిప్పల - పల్లియెల్లయునేలు డెప్పుడు - పరమసంతోషంబుతోడను ॥క॥

వ॥ యిటులబల్కినమరల మార్కండేయుండేమనుచున్నాడు.

వాదం దర్వు-ఆట.

మా॥ తనయూలుమిమ్మా సే-మునులూబాగుడగంటి బాలులారయింక - పనియొకటున్నాది పరగ దెల్పెదమీతో బాలులార.

కొడు॥ మాయందుదయవుంచి మరియేమికార్యాము తండ్రిగారు-వేగ పాయాక తెల్పుడు పాయుంబుయోచించి తండ్రిగారు

మా॥ ముందులక్ష్మీశుని మోదంబుగను వేడి బాలులార - వేగ అంబూడిమీరాలు అతనీచివరమూలు బాలులార.

కొడు॥ మీరుజెప్పినయట్లు మేటిశ్రీభర్తచే తండ్రిగారు - తగిన వరములగొనిమేము వసుధశీలసిల్లెము తండ్రిగారు॥

మా॥ కరమొప్పవస్త్రాలు కడుచిత్రములతోడ బాలులార - చేసి పుత్రలారా మునులాకు సూసిన్పించూడి బాలులార.

కొడు॥ మేత్రైనవస్త్రిము మేదినిరచియించి తండ్రిగారు - వేగవా
ల్లాయముగమీాకు వంశంబునిలిపేము తండ్రిగారు

మా॥ ఆలాగంబునవాకు ఆనందమాయెను బాలులార - మీారు రే
లూడిప్పపల్లి మొల్లయ్య నెప్పుడు బాలులార.

వ॥ ఇట్టుల వచించి మార్కండేయుండు భావనరుషింజూచి యి
...చున్నాడు.

సీ॥ భావనావిభుమి యేన నుపంచపుటియు ♦ నేగువారముతపముకై నేర్పు
తోడ - నీకు జెప్పినకార్యముల్ నిక్కముగను ♦ చక్కబెట్టుము భు
విజనుల్ సన్నుతింప

వ॥ ఇటుల మార్కండేయుడు పచించి పంచపుటితో గూడ వెడ
లిపోవుటయు నటుపిదప భావనరుషి తనతండ్రియాజ్ఞానుసారంబుగా విష్ణు
దేవునిచే వరంబువడయంగోరి నడేక ధ్యానంబున.

భావ-దర్వు-ఆట

శ్రీలక్ష్మీరమణా - మాంపాలయ క్షీరాబ్ధిశయనా - నీలనీరద వర్ణా
నిఖిలలోకేశ్వర - వాలాయముగనాదు వాంఛలీడేర్చుము ॥శ్రీ॥ మణిమ
యభూష - భక్తసంపోష - మంజులభాష - ఫణివైరివాహాన పద్మలోచనని
దు-గుణమూాలవర్ణించ గురుతూదెలియదుస్వామి ॥శ్రీ॥ నినునమ్మినాను
వస్త్రముల్లాకల్పనజేయగాను - ఘనశివంప్యాటపురిగరకళకంతునినఖ - పని
బూనియెల్లరకును పరగబోవిచెటిదేవ ॥శ్రీ॥

వ॥ ఇటుల ప్రార్థించుచున్న భావనరుషిభక్తికిమెచ్చి శ్రీమన్నా
రాయణుండు అంతర్యామిగానుండి యేమనుచున్నాడు.

నా-ద్వి॥ ఓరిభావనరుషి యొప్పవీతపము - కూరిమిగాంచితికో
రెక్కలూహెచ్చ - వచ్చితివరములునిచ్చెదగొనుము - సచ్చరితాత్రియిడిజ
కుసుశుభంబు - మూలులేకనునీవుబేలుపోకంగ - యేలనుమాన్నా భియాపద్మ
తంతు - గొనిపోయివస్త్రముల్ కోరికసేయ - ఘనులకుసంతుష్టి గలుగు
యామీాద - పద్మమందలితంతు పరగనిచ్చుటను - పద్మశాలియులనబరగు
దురిలను - కొండాకతారలు యెండాకశశియు - సందాకచిరకీర్తిసందు
దూరయ్య॥

వ॥ ఇటుల వచించి పద్మనేత్రుండు పద్మతంతువొసంగినపి

గైకొని భావనఋషి సంతోషచిత్తుఁడై వచ్చుచుండుటయు నింతలో



కాలసేనుండను రాక్షసుండు రాకడ.

కాలసేను దరువు

ఇలలోనె అసురాళిమిత్రుఁడా - నేబలురంగ రణజయశూరుడా ॥ ఫల
మానివసతూలబట్టిఖడ్గంబూన - తలలూఖండించేటి దైత్యాధినాథుడ॥ఇ
హానవాదిసురలాఁ బట్టెదా - దండిభూసురులను జక్కఁబెట్టెదా - యీసమ
యంబున యీరేడుజగములాల - గాసింపజేసేటి కాలసేనుడ ॥ఇ॥ పం
చాయుధంబులఁబట్టితి - ప్రపంచంబునేచెంక బెట్టితి - అంచితంబుగ సేనాలం
కారుగోలువాగ - మించియీసభకూసె తెంచితినాడర ॥ఇ॥ ధరణిశివపంపా
టవాసునీ - నిత్యదళచేదనేపర మేశుని-నిరతంబు మెల్లయ్యసేలుబాడను చూ
సే - మరువాకమదియందు పరిమారివేడెడ ॥ఇ॥

వ॥ ఇట్లువచ్చిన కాలసేనుంజూచి ద్వారకుండేమనుచున్నాడు.

ద్వార-క॥ మిడిగ్రుడ్లుమింటికెగయగ ♦ వడిబెట్టుచు మీసములను ♦ వడివడి
రాగా ♦ ఝడిసితినే నదినిప్పుడు ♦ తడయక నీచరిత మెల్ల తె
గవిన జెప్పుమా

కాల- ద్విపద॥ విరద్వారకనీవు వినుతించినట్టుల ♦ పనిబూనివిను
మింతు పరగనాహాత్య - వాలాయముగరాక్షసాళినాయకుడ - కాలసే

ఖండన ఘన బాహాబలుడ- శస్త్రంబుల ధరియించి జగతి పాలింతు - వస్త్రములు గల్పించ వాంఛయు గలిగి - పద్మనేత్రుని నాభి బరగుచున్న - ప ద్మతంతువు గొన భ్రాంతితో వస్తి ♦ వీరల నా సేనపీఠుల వినర - కోరి తెల్పితి నీదుగుణములు మెచ్చి

వ॥ యిట్లనుచున్నంతలో నొక రాక్షసుండరుదెంచి కాలసేనునకు దండప్రణామంబులాచరించి యేమనుచున్నాడు.

రాక్ష-క॥ దానవాధిప వినుమింక త్వరితముగను ♦ బాహుబలు డెవ్వడో కా
ని పద్మతంతు ♦ తీసుకొని యేగుచుండెను తీవ్రగతిని ♦ వచ్చె
నిప్పుడిక మీకో వానిగెల్వ.

వ॥ యిట్టుల యా రాక్షసుండు వచించిన కాలసేనుండతి రౌద్రాకారుండై మిగుల గ్రుడ్లు మింటికెగయ మిణుకుల వ్యూహము ఖడ్గాయుధంబు శీలంబూని యేమనుచున్నాడు.

కాల దరువు

యేడిరా యా క్రూరుడు యేడిరా - యేడిరా యా క్రూరుడున్న జాడ దెల్పు వేగిరంబున - వాడి శరజాలంబులేసి - నేడు వానిద్రుంచెదాను ।యే॥ దుష్టుడూ - యీధరలో నభ్రష్టుడూ - దుష్టతనము చేత యిట్టి చేష్టలు జేసిన వాని - కష్టమున కద్రుంచి క్షణమున కాలు ఖురికంపింతు చూడు ।యే॥ మళ్ళ డీ రాక్షసులంత వినారు - మళ్ళడీ - మల్లుడయితె నేమి వాని మళ్ళచూడక ద్రుంతు యిప్పుడ పళ్లి మెల్లయు నేలు వాడగు - మళ్ళి కాలను జేగలంతు

వ॥ యీరీతిగా నార్భాటంబులం జేయుచు భావనఋషిం ఢీకొని కాలసేనుండిట్లనుచున్నాడు.

కాల-క॥ వారిద్వైజకులజాతా ♦ వాదించి యెక్కడికి నీవు బలుడవునయితే ♦
రారా యుద్ధము సేయగ ♦ కారణముగ నిన్ను బట్టి ఖండలుగోతుగ
భావనఋషికిన్ని కాలసేనునికిన్ని వాదం దరువు।

కాల॥ ఓరి మర్మ దముచె వివిటు జేరి - సరసీరుహ తంతును గోరి - గై కొని పోవుట తగదోరి - పారిపోక నిలు శూరుడవయితేను - ధారుణి గూల్చెద తప్పక నిన్నిక ॥ఠి౦॥

భావ॥ రారా యుద్ధంబు సేయ నిటు రారా-మాటమాట లేలవో క్రూరా - తరుణంబు హెచ్చె నీకూరా - పారిపోక దుర్భాషలు బలికితె - ఘూరా

స్త్రంబునగూల్చనేతునిక - రారా

కాల॥ వినూకాలాసేనుడనుయేనూ - దనుజాదినాయకుసందాను - నినుహతమొనర్చనిదిబోనూ - మానరోసి తలకుతనంబున - పూనిద్వంతుని క భూసుర బాలక ।వి।

భావ॥ నీపూనన్నెవరసమదిదలచేవూ - భావనరుషియనిదెలియావు సావధానుడవుగా లేవూ - కావరము చెనిటుగంతులు వేసితె - యీవసుధలోని న్నిపుడు వధించెద.

కాల। వచ్చెచూడర నీపైగదవచ్చె - యింతటిలోమదమిటుహెచ్చె - పూరుకున్ననుమాటలుమించె - తుచ్ఛుడవగునిను ద్రుంతుక్షణంబున - చెచ్చెరతంతును జేకొనబోయెద ।వ।

భావ। చూడుమా వాయువ్యాస్త్రంబిదోనేడు - వచ్చెనురివ్వునదిది చూడు - నీప్రాణంబులగాపాడు - దుష్టకుతనంబున మిడుకుచువస్తివి - కడతేరెదు నీకర్మముమూడెను.

కాల॥ వాసా శివంప్యాట పురీనివాసా - విశ్వేషుడచిద్విలాసా - దోసములెన్నకు కైలాసా - - వాసయెల్లయనువరుసతోనేలిన - యీశుడ వనినేనిలనమ్మితిగా ।వాసా।

వ॥ యిటుల అఘోరంబుగా యుద్ధంబుగావించుచు కాలసేనునిం జూచి భావనరుషి మరిన్నేమనుచున్నాడు.

కాల_భావ-వాదం-దరువ్-ఆది

భా। క్రూరకర్ముడరావేరా - నిన్నిప్పుడె - కూలదన్నెదచూడరా శూరుడననినీవు మీరిపలికెదావు - ధారుణికూల్చెద తప్పకనిన్నిక ।క్రూ।

కాల। గంతులు వేయూకురా - నిన్నిప్పుడెవంతూజ పెదచూడగా చింతలేకబలవంతుడవనిపద్మ - తంతూగైకొనివీవు- గర్లిపోయ్యెదవార ।గ।

భా। వచ్చెచూడరనిప్పుడూ - దివ్యాస్త్రంబువసుధ తల్లడమొందనూ - తుచ్ఛుడవగునిన్ను ద్రుంతుక్షణంబున . చెచ్చెరనీవెందుజొచ్చినవిడువాను ।వ।

కాల। పనిబూనినినుద్రుంచెదా- దైత్యులకెల్లబలుమోదమొనరించెదా - ఘనుడావయితెనీవు కదలాకనిల్వుమి - కనుగొంటుపైవేళ కాలసేనునిదెబ్బ ।ప।

భా॥ తలచుకోరసీవిభా - నీమనమూనతలిదండ్రిలెవ్వారోకా - కీ లాజాలలుకుంటి కెగయూచువచ్చెరి - కీలూడ బెరకూనాగ్నేయాస్త్రమిదో చూడు ॥త॥

కా॥ అయ్యామ్యోహతమైతిగా - బాలుండెంతో అసహాయుశూరూడుగా - చెయ్యానరక్షించి చేపట్టువారెవరు - యిర్యోడబోప్రిపుమెల్ల కావ్య సేలినదేవ ॥అ॥

వ॥ ఇటుల భావనఋషి చాదుర్యంపు కాలసేనుపం ద్రుంచి సంతోష చిత్తుండై తననిజస్థానంబుంజేరి

భా-కందార్థం॥ సిరిభతలవరము చేతను - పరమానందంబుతో శుభా సురముగనే - గురిపద్మతంతునిచ్చియు - దర్వు॥ మురిపెముతో వస్త్రములను - మును తెల్లా మెచ్చా - పదివరిగతులా - ప్రోద్ధూలు మెచ్చా - నారా యణునకీది యా రుద్రాగరుడధ్వజము - పరమేశ్వరునకు గో పతిధ్వజమును యిది॥

కందార్థం॥ పలువిధఛాయలతోడను ♦ నలువకుహంసధ్వజంబు న యమొప్పార ♦ వలనొప్పలక్ష్మిభారతి ♦ కిలదుర్గకు వస్త్రవితతి॥ దర్వు॥ యేర్పాడునట్లు - హరిహరులాకు యిలదూనుప్పట్లు - సురలాకు మునులాకు నూటిగన్పడునట్లు - పరమానంతము మీర పంచరంగుల మెట్లు ॥యేర్పా॥

వ॥ యిటుల అనేకచిత్రవిచిత్రంబులగు వస్త్రంబులుగల్పించి ముప్పదిమూడుకోట్ల దేవతులకర్పించిన వారలవిగ్రహించిరిగాని శంకరుండవి గైకొనక తన కవిడగవని పులిచర్మంబు వస్త్రంబుగాగోర భావనఋషిసం తోషించి అట్లేదెచ్చి యర్పింతునని యాపరమేశ్వరునకు వందనంబాచరిం చి తన యాశ్రమంబుజేరి

భావ-గీ॥ పురహరుడుగోరినట్టుల పులులద్రుంచి ♦ వాటిచర్మంబుదీసియు
వరుసగాను ♦ అర్పణముజేయవలయు కైలాసపతికి ♦ గాన నేవే
టమార్గంబు కదలువాడ.

వ॥ యిటుల భావనఋషి పులిచర్మంబుదెచ్చుటకై వేటమార్గంబు బయలుదేరుటయు తదనంతరంబు

సూర్యుపివేషం రాకడ

క॥ శ్రీపార్వతీమనోహర ♦ కాపాడుముమమ్ము వేగ కరుణసముద్రా ♦
శ్రోత్రశ్రద్ధనీదు భక్తియు ♦ ప్రాపుగమ్మదిదలతునయ్య పార్వతిలింగ.

తెరలో సూ-దరువు ఆది

వేడుకలీను పద్మమిత్రుడా - దశదిక్కులాను - వెలుగతన తేజమెల్లాను - వెడతేను శత్రులై తెగడగడవణకగాను - కడు వాడిగా పుడింతగాం చీసంతోషమొంద ॥వె॥ వేదాముచదువులవిప్రులా - యిరు తక్కులందరా - వాదాముల ఘనులందరూ - భేదంబులేక సృష్టికి యాధారుడా మహాత్ముడు - వెడలంబుతోడ సురలూ మునులు గొనియాడగాను ॥వె॥ ధారుణిప్యాటకవంపూర్ణ - నిలయూడాహారునీ - కోకీలచూడు మరిమూరి - ప్రల్లామలరంగ యిప్పలపల్లితెల్లమ్యాసేలు - మల్లికార్జునితనమునమూనదల్పచూను ॥వె॥

ద్వి-గీ॥ హాహాహామీర తెన్వారో యవనిలోన ♦ యిట్టి తేజంబుగలవార్తినొ దుగాన ♦ నాకపుర్లోసులోమీరు ప్రకటముగ ♦ తెలియజెప్పుడీ తెరబైలుదేరి దేవా.

సూర్యుని-క॥ ఆరీతిగ తెర వెడలియు ♦ ద్వారకనివడిగినటుల దగవావార్తక్ కోరికమీరగ దెల్పెద ♦ సారెకు సభవారువినగ సంతోషమునక్

సూర్యుడు - తెర వెళ్ళేదరువు త్రిపుట

సూర్యుడను - ఆర్యులకెల్ల - కార్యుడాను సూర్యుడనేనిక కార్యకార్యముల - ధర్మముతోడను ఘననెరవేర్చేటి ॥సూ॥ ధీరుడాను - కదన బలశూరుడను - శ్రీరహారసుకుమారసుందరా - కారుడమణిప్రభలకీర్తిదడ ॥సూ॥ మేలుగాను జగతి నెల్లనేలెవాను - చాలగబ్రహ్మ విష్ణు శంకరుల - యేలుమనికనే నేకభావమున ॥సూ॥ వాసిగాను - శివంపూర్ణము వాసనే నూ - యీగనుయంబున నెల్లయనేలెటి - వాసవనుతిని నుల్లాసముగ నేటి॥

ద్విపద॥ హరిద్వారకపినునను యెప్పుగానిపుడు - ధారుణిశృంగారం బు ఖ్యాతవంశమున - కశ్యపబ్రహ్మకు గలిగినవాడ - దక్షతలోక చాల్వలని రీతి - నడపునుభానుడ సంధ్రినావేరు - గమవడిఖర్మలు గలుగుటవెల్ల దినముయేర్పరచుట దినమణియంద్రు - ఘనమునిసురలును కమలయుతవరులు - శూరులునను ప్రీతి జూతురుధాత్రి - యాక్షులకెల్లను యాదిత్యుడనుర - కదుపసిద్ధుడనుమ్ము కంజభవాది - మండలింపులకీర్తి గొనియాడుదురా.

దర్వు ఆది

వినరా తెలివొందినీవునూ - ప్రభాకరుడనునట్ - గనరా మోదంబు తోడనూ - ఘనతురగము లేడును విలసిల్లెటి - మణిమయరథమున దినము చరించెద ॥విన॥ పాకశాసనుడాదిగా - సురమునులున్నూ - ఏకనిష్ఠాతో మ్రొక్కగా - ఆకమలాత్ముని సఖిమతి జేయుచు - ఏకచక్రముగ నేలుదునీభువి వి॥ కమలామిత్రుడవినరా - పశుపక్షుల బ్రహ్మాదు - లమమూగ జూచువాడ గా - విమలాకారముల వేడ్క ధరించితి - అమితబలాఢ్యుడ యాదిత్యుడనే వి॥ నాటకినా ... సనా - శివంవ్యాటపురీశుడా - పాటకచేలునిదల్తు నూ - పాటిగ బుప్పలపల్లి యుల్లయమను-నీటుగ బ్రోవగ నిటకే తెంచితి ॥విన॥

క॥ ఈ ... భార్యయు ♦ నా మీదను భక్తి చేత నలరుచునుండున్
కామసుఖంబుల కెల్లను ♦ ప్రేమంబుగ గూర్చు ఛాయ పేరును
వినరా.

ద్వార॥ ప్రభాకర మహారాజావరాక్ - ఛాయాదేవి మనోరంజనపాలాక్ - భూమండలాధిపరాక్.

సూ॥ శబాసు బలేశభాసు.

ద్వార_దర్వు-ఆట

రవిరాజగూర్చుండుమా- మోదంబూన నవరత్నపీఠంబునా - భువి జనులందరుపూజలు సేయుగ - దివినుండిసురలంత దివ్యాబ్జములుజల్ల ॥ర॥ పండితవరులాదిగా ప్రస్తుతిసేయ - నిండు వేడుక మీరగా - చండకిరణుడ ప్రచండతేజుడవు- మండితగుణధుర్య మకుటకుండలధార ॥ర॥ వాగ్రంగ నలునాడగా - వనసతో భేరివాయిద్యములు మ్రోయగా - ధరణిశివంప్యాటధామునిసఖనీవు - మురయాచుయెల్లయ్యను మోదంబుతో నేలు ॥ర॥

వ॥ యిటుల సూర్యుండు సింహాసనాసీనుండై యున్నంతలో నాతని భార్యయగు ఛాయాదేవి యేమనుచున్నది

ఛాయాదే-గీ॥ ప్రాణనాయక మ్రొక్కెద భక్తితోను ♦ నామనంబుననొ
కకోర్కె నలరియుండె ♦ విన్నవించెద మీరలు వీనులలర
యాలకింపుడి మన్నించి యతులితముగ.

ఛా-వ॥ ప్రాణేశ్వర నామనంబున నొక కోర్కె గలిగియున్నది దాని మీతో వచించెద కావున మన్నింపవేడుదాన

సూ-వ॥ ప్రాణేశ్వరి యేలయిట్లు పల్కుచున్నదానవు అది యెట్టి పంగతో నిధానముగా వక్కాణింపుము.

సూర్యునికి ఛాయాదేవికి వాదం దరువు-ఆట

ఛా॥ మనవియొక్కటిగలదు మన్నింపవలెమీరు ప్రాణనాథ - వేగవినుపింతు యీవార్త వేడ్కమీరగ ప్రాణనాథ

సూ॥ మదవతిమీరుయొక్క మాటమన్నించితి ప్రాణనాయకీ - వేగవిదితంబుగనునాతో విన్నవించుమునీవు ప్రాణనాయకీ॥

ఛా॥ కరమొప్పమనసుతకుకల్యాణముసేయు - ప్రాణనాథ తగినవరునెందుజూచితో వసుధీశతెల్పుమి ప్రాణనాథ

సూ॥ పసిబాలదానికి పరిణయమేలనే - ప్రాణసఖి - శోభిసగూషానేత్రినీబేలతనముమాను ప్రాణసఖి

ఛా॥ నవజవ్వనులయింట నటులయుంచగరాదు - ప్రాణనాథ యీభువిలోనపకీర్తి పూనివాటిల్లును ప్రాణనాథ

సూ॥ సఖినీదుబుద్ధికి సంతోషమాయెనె - ప్రాణసఖి - నీనికభద్రావతిపెండ్లి యింపుతోగావింతు ప్రాణసఖి.

ఛా॥ మీకు తెలియనిమాట మేదినీగలదెందు - ప్రాణనాథ- యిట్టి లోకపాలితజీవ కోలమొప్పెక్కదినీకు ప్రాణనాథ.

సూ॥ భాసురముగశివంపాట్టనివాసుడా - ప్రాణసఖి వేగ వాసిగ యెల్లయ్య పోషూడెగలడింక ప్రాణసఖి

వ॥ అని యిటుల మరిన్ని ఛాయాదేవి యేమనుచున్నది.

సూర్యునికి ఛాయాదేవికి వాదం రూపకం.

ఛా॥ ప్రాణేశమనచిన్ని బాలామణినియిందు - నాణెంబుతో బిల్వనంపుడిమీరు.

సూ॥ అతివరో వినుభద్రా - వతినెందుకనియిటకు - అతివేగరప్పింపనదియేమిపనియూ

ఛా॥ తనయామనమునసౌవర్ణి - తాగోరియుండెనో - పసిబూలినవడగీన బాగుండూవినుమూ.

సూ॥ వనసుతటనుదగిన-వరునీనేదెప్పింతు-తరుణీతనయునడుగ-తగదండూరిలనూ.

భా॥ యెవ్వారిమనసునూన - నేమికోరికగలదో - యెవ్వారెరుంగుదురు యీభువిలోన.

సూ॥ అటులయితె నాకిక - ఆనందమాయెను - తటకూన బిలిపింతు తరుణీచింతిలకూ.

భా॥ ధరణీశివంప్యాట - ధామాపసఖుడావు - పరగూనయెల్లయును పాలింపూడికనూ.

వ॥ ఇటుల తన భార్యయొక్క మాటలకు ప్రభాకరుండు మిగుల సంతసించి ద్వారకుంబిలచి యేమనుచున్నాడు.

సూ_గీ॥ ద్వారపాలకనీవేగి తత్క్షణమున ♦ కూరిమితోనాదు ముద్దులకూ
తురయిన ♦ భద్రగామినినాచిన్ని భద్రపతిని ♦ తోడుకొనిర
మ్ము పొమ్మింక నేనునిటకు.

వ॥ ఇటుల వచించిన ద్వారకుండు మహాప్రసాదంబనివెడలిపోయి సంతసో



భద్రపతి వేషంరాకడ

క॥ శ్రీపార్వతిప్రాణేశ్వర ♦ పాపాటవిభంగసుజన ♦ పాలితలింగా
నాపాలిదైవమీవని ♦ నేప్రొద్దుస్మరించుదాన నేర్పడమదిలో.

తెరలో దర్వు ఆది

భా॥ సుతసంతువొచ్చెనూ - వ॥ సుభ్రూలార - భా॥ సుర్యమును హెచ్చె
నూ - భా॥ తనముద్దు భామీనులనుగూడి - గానంబుజేయూచు కాళ్ళ

గజ్జెలుగదుల ॥భ॥ తిన్ననినకు మోహముతో వగగులుకుచు - సన్నని మఖ్యావు బుతో - పన్నీటస్నానంబు బాగుగ జేసియు - పన్నె చీరయు గట్టి వాయ్యారమొప్పగ ॥భా॥ కురులూనున్నగ దువ్వియూ - కొప్పును బెట్టి కొండలందు నజేర్చియూ - యురమూన పసిడియాభరణాలు మెరయ్యాగ - కరమొప్పగ శమూన గంధంబుబూసియు ॥భ॥ పల్లానురంజిల్లుచూ శివం ప్యాట-మా ళ్లీకార్జున నిదల్చుచూ - చల్లాగ యిప్పలపల్లి వంశజుడను - యెల్లయాఖ్యని బ్రోవ సెంతో ముదంబూన ॥భ॥

ద్వి-కం॥ బాలామణిమీరెవ్వరో ♦ చాలగమీచరితమిపుడు సంతసమొప్పగ ♦ లోలాక్షి తెరయు కెళ్ళియు మేలుగవచియింపుజనులు మెచ్చునటులగా.

తెరవెడలుట భ-దరువు-త్రిపుట.

తనయూనే - పద్మమిత్రుని- తనయానే-తనయును శనిక తల్లిదండ్రుల - ఘనముగనాజ్ఞచె మనమురియూజెటి ॥త॥ యింతీనే స్తూమశరుని చేతి బంతీనే - చేతులాచిలుకయు ప్రీతినిబలుకగ - ఖ్యాతిగచెలులకు నీతులు గరిపెటి ॥త॥ బాలానే సద్గుణముల నీలానే - బాలనుయిప్పల పల్లియెల్లయనూ- నెలెటిశంకరులీలలు నమ్మిన ॥త॥

భద్రావతి ద్విపద.

వినవమ్మవో సఖ వినుపించెదాను ♦ కనవమ్మనాయొక్క కథము చ్చుటయును - శ్రీకరంబయినయా క్షితిలో ఫలాను - ప్రాకటభోగముల్ భాసిల్లుచుండు ♦ నర్ధముపర మేష్టి గలడంకవాతి ♦ పరిపాలించు వసుధా తలంబు - నమ్మహామహునకు ననుగుసూనుండు - కొమ్మరో సూర్యాంశు సురవరులందు ♦ వారికిభార్యయు నరధాయుదేవి - వారిద్దరికి నేను వరసుత నమ్మ - విద్రుమబింబోష్టి వినవె నా పేరు - భద్రావతీయున బరగితినమ్మ - ప్రీతితో జనకుండు బిలిపించెనమ్మ - నాతిరోయిటుజేర నయమొప్పవాస్తి

భద్రావతి దరువు-ఆది

హితమతివిన వేదెల్పెదాను-నాపేరు భద్రావతియు. దురిలను వేడ్కతో ను - సతతముజనకుని సన్నిధిజేరగ .. అతివైభవమువ నరుదెంచితినిటు ॥హి॥ మానీని చెక్కుటద్దములునూ - శోత్రముల సుందర - మూనుశ్రీకారముల లమ్మించూను - చానరాముత్యపు సరులెదలేసియు - గానముజేయుచు కథ

చిటుకస్తిని ॥హి॥ కరమూలుకర్గులాతొండమూలు – పళికుచబంతులు బ౹గాగుకలుపంబులనమించూను – యిరువ్రిక్కల నన్నింతులుగొలువగ – మురయుచుఅంతఃపురమునదిరిగెద ॥హి॥ జననీశ్రీఛాయాదేవివినవే– వన్నునుదినమంచు – కనురెప్పవలెనూ – గాచుగనవే ఘనమగునీక్షితి కాధారుండగు–దినమణితనయును తేజోవతినీ ॥హి॥ పల్లవాధరివీనుయేనూ – సత్యముదప్ప కల్లాలుబల్కుదానగాను – ఫుల్లమురంజిల యెల్లయునేలెటి – మల్లికార్జునా మనమునదలచెద ॥హి॥

చెలి–వ॥ అమ్మాఅటులయితె మాకు చాలసంతోషము కాని అదుగోఅచ్చట మీనాయనగారయిన సూర్యభగవానులున్నారు చెంతకేగి విచారించుమి అచ్చటమీతల్లిగారుకూడ వున్నారు. అని యిటుల చెలికత్తెదెలిపిన భద్రావతీదేవి తనతలిదండ్రులదద్దికి జేరబోయి యేమనుచున్నది

సూర్యునికి ఛాయాదేవికి భద్రావతికి వాదం దరువు ఆట

భ॥ దండాలిదుగో నాయనసీకు ॥దం॥ దండాములిదుగోదోర్దండపరాక్రమ – మండితగుణనాపై నిండూప్రేమనుజూడు ॥దం॥

సూ॥ చల్లగాను వర్ధిల్లుబాల ॥చ॥ చల్లగనువర్ధిల్లినీవిక తల్లిదండ్రులపేరునిల్పుము – యెల్లలోకములందు కీర్తిని యేపుమీరవహింపుతనయా

భ॥ జననీమీకూ – వందనమిదుగో ॥జ॥ జననిమీకిదె వందనంబును – ఘనమదినిదర్పించుడానను – జనకుడిటునను బిల్వనంపిన – పనియదేమొ వినగదెల్పుమి ॥జ॥

ఛా॥ అమ్మారావె – నసుగన్నముద్దుల – గుమ్మారావె ॥అ॥ అమ్మముద్దులగుమ్మనీకిక – సమ్మతిగ పెండ్లిచేయొనర్చగ – నెమ్మంబున బూని జనకుడు – యిమ్మటనుబిలిపించెసుమ్మా ॥అ॥

భ॥ వుల్లమున సంతసమాయె ॥వు॥ వుల్లమునకనుసంతసించితి – మల్లికార్జునికృపనెటులైనకా – తల్లిదండ్రులు మీరుయిప్పల – పల్లియెల్లయునేలువారలు ॥వు॥

వ॥ అని మరిన్ని యేమనుచున్నారు.

ముగ్గురికి వాదం దరువు చాపు.

సూ॥ బాలనోనీమనమూనందూ – బలసియున్నామాటదెల్పు – యేలయనగనీదుకోర్కెయూ – యడగియునేనూ – మేలుగాను పెండ్లిసేతు

సూ ॥యడ॥

ఛా॥ అమ్మనీదుమాదినీగలుగు - యట్టివరునీజెప్పవేగా - సమ్మతించీ తండ్రితోడనూ - సంతసము హెచ్చా-కొమ్మరో వినుపింపువేగను ॥సం॥

భ॥ నన్ను యడుగూ చేమియిటులా - నాదుతల్లిదండ్రులుమీరు-మున్నుబ్రహ్మ వ్రాసీయుండునూ - జననీనాకొరకటూ ముఖ్యవరునీవేడ్కతోడనూ ॥జననీ॥

సూ॥ కోరినట్టినరునీనీకూ _ కోమలాంగిగూర్చెదాను - ధీసులయినవారు సురవరులో - శూరులుయెవరో తేటపడగ దెల్పామినాతో ॥శూ॥

ఛా॥ మొన్నవిరులూ కోయాబోవా - యన్నమాట దెల్పావేగా సన్నుతాంగిబాచనేలనూ - చాలాగకోర్కెవిన్నవించూ జెనకూతోడను॥

భ॥ నారదుండూమున్నూబల్కె - చారుసుందరుడు భావనుడూ - వారిజాక్షినీకూతగినట్టి వరుడంచూదెల్పా కోరియుంటివానీనామదినీ ॥వ॥

సూ॥ ధారుణిసురుండుఅతడూ - తప్పాగాదయాతనీగోర - కారణంబూయెట్లుజప్పుమూ - నాముద్దులతనయా - కామ్యమెట్లూ నిజముబల్కుమూ ॥నా॥

ఛా॥ మునులయందో సురులయందో- మోదమందీతండ్రితోనూ మనమునందూయున్నాపల్కులు - ఘనమతినీ సేడూ - వినగచాయామేలుగలుగును ॥ఘ॥

భ॥ అగ్నియందూయవతరించే - యాస్యలెల్లమెచ్చగాను- యగ్నితేజమొప్పవాడయ్యా - దశదిక్కులయందు యావిరించేకీర్తి-తానయ్యా॥

సూ॥ బాలరో యాభావనుడుండే - పట్టణంబూయేమొనరుంగ మేలుగాకూర్చెదదెట్టులా- యెల్లయనేలు- కాలకంఠుడెగలడూ మనకికా ॥య॥

వ॥ యిటుల సూర్యుండు భావనరుషియుండే పట్టణంబెద్దియో నెరుంగనిది యాతనినిటకు నెట్లురప్పింతునని యాలోచించుచుండ భద్రావతీదేవి యేమనుచున్నది.

భ-వ॥ జననీ జనకులార యాభావనరుషిని దప్ప యితఃపరుంనే పెండ్లియాడను ముమ్మాటికీమాటనిజము.

సూర్యునికి ఛాయాదేవికి భద్రావతికి వాతం దప్వ అట

సూ॥ ప్రూరుపేరులేని కరునిగోరెదవేల బాలామణి . యింక కుత

లనెవ్వరైనయిన నూటికగోరుము బాలమాణి.

భా॥ పూమపేను లేక యున్నారయెవరయిన - నాయనగారు - అట్టి చాతుసుందరయాని సమకూర్చునాకిక - నాయనగారు॥

సూ॥ జవసత్వసంపన్న చెప్పెంత దెలియాక - బాలమాణి - అట్టి నవమోహనాంగుని నటుగోరతగదేవో - బాలమాణి॥

భా॥ తనయారోవినుసీదు తండ్రిజెప్పినమాట - నాదుపుత్రి వేగ వినకున్న నీకిది విహితంబుగాదిల నాదుపుత్రి

భా॥ నారదుండు దెల్పె చాతుసుందరుడంచు - తల్లిగారు - యింక వేరేనెవ్వనికోర వెయ్యిజెప్పినగాని తల్లిగారు.

సూ॥ యిలలోననీకిట్టి హితవుతగదునమ్మి - బాలమాణి - అట్టి కలహప్రియునిమాట కలనయిననమ్మకు బాలమాణి.

భా॥ తల్లిదండ్రులమాట దప్పరుధాత్రిని - నాదుపుత్రి - నీవుయెల్లకష్టలవలె యోచించుమాయడి నాదుపుత్రి

భా॥ మానంబుగాచీర మాన్యుడుతానయ్యె - నాయనగారు - నా మానధనుండతడు మర్మివేరెనొల్లను నాయనగారు.

సూ॥ చల్లాగయుప్పులపల్లె మెల్లయ్యెనేలు - బాలమాణి - యామల్లికాజునికృప మరియెట్టులుండేనో బాలమాణి

భ-క॥ జనకాచింతిలనేలను ♦ పనిగను నేనడవికేగి ♦ భావనరుషికై ♦
ఘనమైనతపమొనర్చెద ♦ అనుమానములేకనన్ను అంపుడి మీరల్.

వ॥ యిటుల భద్రావతీదేవి భావనరుషికై దపంబొనర్చెదనన్ను సూర్యుడును ఛాయాదేవియు మిగుల దిగులొంది తమపుత్రికారత్నముతో నేమనుచున్నారు.

వాదం ము గ్గురికి టర్వు ఆది

సూ॥ వలదెనాతల్లి - హటమునుబూన ।వల। వలదునాదగు పలుకువినుమిక - జలజలోచనఅడవియందున - బలుమృగంబులజూచిమనమున-భయమునొందెదు బాలికామణి వ।

భా॥ వనుగన్నబాల - నినువిడచీనేదిన మోర్వజాల - అన్నపానములన్నిగోసియు - అడవిలోనతపమెట్లుజేసెద-కన్నతల్లిరోనిన్ను విడచియు

కాలమెటువలె గడపుదానను

భ॥ జనగీజనకులాలు - మీరలుచింతజేయాకుడిక్కను - నేనుమోసం బోనమీరలిక అనుమానమొందకసత్యంబున - కుమరుడనిదించోవలె యుదుచు - కాంతుతోడ పోవలెనంగుడు ॥౨॥

సూ॥ అమ్మాగోపినదే - నాకింతతను నహా ... కనావాక్యములను - నలిపలోచని చలుమదేంను ... వనని - యిప్పుడేనీవెనకిదెప్పెద ॥౩॥

భా॥ తనయాగోపినవే - నీపటుకేదు ధరణిలోనగదే - తన్యలక్షు నికయ్యనీపిటు - అడవివానము జేలజేసెదు - ఘన్నమునీదగు జనక ... కడుపడినీదరుబదెచ్చును

భ॥ వానీగవినుడీ - దీవించినా వాంఛదీర్చండీ - భాసురంబుగ నే యిప్పల పల్లిమొల్లనూసేలుజాడగు - భూతుడాశ్రీమల్లికార్జునుని - నెల్లప్పు డు నేదల్చెదానను.

భ-గీ॥ జనకనీవిట్టు చింతింప జనునె మీకు • లోకరక్షకనీశు త్రిలోక జ్ఞాని • నగుటచేనీవెఱంగని వసుధగలదె • అజ్ఞనో నడుచుచున్నది క నదగుదాన.

వ॥ ఇటుల భద్రావతీదేవి పాటంబున దూఱ్లపడగన సూర్యుం డున్ను ఛాయాదేవియున్ను తమ బుద్ధులకనూరితోనుక్క నాకాసంబున కరితేసించి యేమనుచున్నారు.

సూ-గీ॥ సంతసంబాయెతనయనీసాహసమున • సీమ ... ంబునుశోధింపవలయు లనంటి • త్వరితముగనేగిసిద్ధించ తపముచేయ • సీవకుని ... కొనిరమ్మ నీరజాక్షి.

వ॥ అటుల సూర్యుండు సెలవొసంగిన భద్రావతీదేవి జననీజనకు లకు వందనంబిడి బయలుదేరియొక ఘోరారణ్యాంబున ప్రవేసించి అచ టి చిత్రింబులన్నిటింజూచి యేమనుచున్నది

భా-దర్వు-జాల్వ.

యీవిపినముచలించపగ - నావర వేయభువిలోవల - దేవతురుల్లను వేడుకదిరిగెడు స్థలమనితోచెను ॥౧॥ మల్లెలు మొల్లలు జాజులు - సంపం గీగంధపుతరువులు వల్లములంజల్లెను యీపల్లనితెమ్మెరవీచగ ॥యీ॥ తుక

పిక శారికరవములుసోకగ వీనులకందము - సకలమనోరథములుకోన - సౌగకయుండునెనిచ్చట ।యీ। కలకలయనిపాడెటికో - కిలలెన్నోగలవిచ్చట - పులులుసుశిహ్మములాదిగ - గలవనినాకికదోచెను ।యీ। చక్కని సారంబులుగల-చల్లనిసలిలాబ్జంబులు యెక్కడజూచిననాకిక - యెంతో వింతగదోచెను ।యీ। సూటిగనేసపమునుని - చోప్పేటనుజేసెదవరుడై - మాటికియెల్లరునేరాటిపసహదేవ్రజెగలడింకను ।యీ।

క॥ యీ ఘోరారణ్యంబున ♦ బాగుగనేదపమొనర్తు భావనరుషినై
శ్రీగిరిజాప్రియవల్లభ ♦ వేగమెశాకుదినినిన్ను వేడుకదలతుక్.

వ। ఇటుల భద్రావతిదేవియొకచెట్టుక్రిందగూర్చుండితపంబుచేయ బూని యుండుటయు పిదప నొకనాడు ప్రభాకరుండు తనమోహాతురుడై వెదకుచు యేమనుచున్నాడు.

సూర్యునిదరువ్ ఆట

తనయానీవెటుబోతివొ - నాముద్దుల తనయానీవెటుబోతివో - ఘనమైనయడవిలో - కాంచనాంగిరోనీవు - పనిబూనితపమూనె పగిదిజేస్తున్నావో ।త। అప్పుడెవోద్దంటిని - నాతనయాని న్నొప్పుగబ్రతిమాలితి చెప్పినపలుకులు చెవినీడకనునీవు - వొప్పులకుప్పనీవుపవాసములచేత॥త యెన్నిబుద్ధులుజెప్పినా- వినకనీవు యేగితివాటమూననూ- పన్నాగనినుజూచు భాగ్యంబునెన్నడో - అన్నాలమిన్నానన్నారాడిపాల్జేసి ॥వ। కన్నా అనినుజూడకా - నొకఘడియైన - నున్నవాడనుగానికా - పన్నాగనిప్పల పల్లి యెల్లయునేలు - పన్నాగవోరుడు పాలించునిన్నిక ॥త॥

వ। ఇటుల దుఃఖించుచు సూర్యుండు అంబరవీధినుండి తన కొమూతెయగు భద్రావతీదేవిని వెదకుచువచ్చుచుండ నొక యరణ్యంబున మౌనముద్రిందాల్చి తపంబొనర్చు భద్రావతింగని సంతోషభరితచిత్తుండై అనేకవిధంబులదీవించి తన మనంబున నేమనుచున్నాడు.

సూ-గీ॥ బాలచంద్రునిమించు నాబాలమణిని ♦ చూచిపరులెవరయినను
సోకకుండ ♦ మత్ప్రితాపంబుచేనొక్క మాయకొలను ♦ కల్ప
నము జేతునిచ్చోట ఘనముగాను.

వ। యిటుల సూర్యుండు తన మాయచేత అచ్చట నొకకొలను యేర్పాటుచేసి యేమనుచున్నాడు.

తే-గీ॥ భద్రపతిభావనుఁడుయిట్టి భావిలోని ♦ జలముద్రావినసుంత
రా చల్లగాను ♦ యితరులెవ్వరుయీజలంబించుక యిన ♦ స్వీ
కరించినజత్తురు సిరముబగిలి.

వ॥ ఇటుల వక్కాణించి సూర్యుండు వెడలిపోవ నంత భావనరుషి
ధనుష్టంకారంబు జేయుచు

భావ-దర్వు ఆది

మృగవేటలాడేదానునేడు - మగటిమితో తనూ ॥మృ॥ నగముల
వర పన్నగములు బెదరగ - భుగులుజెంది భూనభములువణకగ ॥మృ॥ గం
డభేరుండంబులబట్టెదను - ఝుంఝుమ్మనినారి - అండబాయక మ్రోగింపెద
నూ - రెండమ్ముల నాదండిశివమ్ములు - కొండలవలెనేగూల్చుచుని ॥మృ॥
శరభశార్దూలంబులబట్టెదనూ - భల్లూకములనుసే శరజాలానూగుని
రిగించెదనూ - గరగరలాడెటి కారనుపోతుల - గురుతరముగనే గూల్తు
గాంబున ॥మృ॥ వలలేసిపులులాబట్టెదాను - బట్టియుదాని - బలుచర్మమూ
నుదీసెదాను - ఫలమనినేనిక ప్రమథులుబాగుడగ - యిలనర్పించెదయీశు
నికికనే ॥మృ॥ జనకునిమాటసల్పెదా - శివంప్యాటపురీశుని - మనమూన
దల్చుచుండెదా - పనిగనుయిప్పుల పల్లమెల్లయును - ఘనమతిసేలెదకాం
తుతోనిప్పుడు

మత్తకోకిల

గుట్టలన్నియుమెట్టివచ్చియు - గుడ్డనెరగ జేసియుఁ - చెట్లుకిం
దను గూరుమన్నది - చేటుబెబ్బులియొంటిమై - పట్టిడీనివధించియిప్పుడె-
శూలనేత్రునికిత్తుగా - గొట్టితీరెదగాక దీనిని - కోరిబాణచయంబునన్ ॥

వ॥ యిటుల భావనరుషి పులిచర్మంబుగైకొని మార్గాయానంబు
చేతదాహపీడితుండై అక్కడెక్కడ జలంబులు లేనందున తన మనంబున
యేమనుచున్నాడు.

భావ దర్వు ఆట

శ్రీశైలవాసా - అంబికసహిత - చిద్విలాసా - శశిధరనీకిదెశర
ణుజేసెదస్వామి - విశదంబుగాదాహ వేదనకెట్లోర్తుఁ ॥శ్రీ॥ శ్రీగిరిజాలోల
భక్తసుపాల - సింధూరదయాళా - వాగీశవందిత వనజలోచనహిత - జా
గుసేయకనాకు జలమిచ్చువారెవరు ॥శ్రీ॥ పుల్లంబులోనా - నినునమ్మితియు

తగభూతలా - చల్లగా యెండ్రు నిల్లి యెల్లయు నేలు - మల్లికార్జున దేవా మ
త్తిపన్ను బ్రోవుమా ॥ శ్రీ ॥

తే॥ అల్లదెబ్బ కొమ్మలగుంపులు ♦ కొల్లలుగా వచ్చుచుండె నౌరికలలరగ-
చల్లని సెలయేరు చెప ♦ చల్లని జలముండునటు సంతసమూరెను.

వ॥ అని యిటుల భావనఋషి యామాయానరోవరంబుం జేరి అం
దున్న సోపానంబుల దిగ్గి కొని జలంబులు పానీయంబొనర్చి నొకచో
ట విశ్రమించి నలువంకలు పరికింపనంత నక్కడ నొక చెట్టు క్రింద వతిమనో
హరముగా దానంబొనర్చుచుండు భద్రావతీదేవిని జూచి తన మనంబున నే
మనిచింతించుచున్నాడు.

సీ॥ బాలచంద్రునిమించు ఫాలభాగమునందు ♦ కస్తూరి రేఖచక్కగను
దీర్చి ♦ మల్లెలు జాజులు వేసి కొండలందు చమర్చి ♦ కుసుమంపుహార
ములు మెడకట్టి ♦ బంగారుజల్తారు పట్టుచీరధరించి ♦ సొమ్ముల
తోనెంతొ సొంపుదాల్చి ♦ గళమున గంధంబు కలిమి నీటుమురగ బూసి
కోమలకరమ్ముల కరవ్రదీర్చి ♦ యింతవ్రంగారవతియయ్యె యిచట
తపము ♦ జేయుచుండెనుయిక యేను జెప్పజాల ♦ రంభగ్గాన్వీ
యో లేక రతియొయిది యయ్యె ♦ మదనశాస్త్రపుటీకమర్వంపు జెలుక.

వ॥ అని యిటుల మరిన్ని ముని వర్ణించుచున్నాడు

దరువు జాల్వ

ఈమానుడతీమణి యెవ్వరో - యెంతో చిత్రముదోచెను - వసుధలో
దీనివర్ణింపగ - వశమె నా కికనహా ॥యీ॥ బాలాచంద్రునిమించు ఫాల
భాగముదోచు - నీలనూతుమ్మెదల బోలూ వెంట్రుకలూ ।యీ। సుమశ
రునీధనుపనడగు - సుదతీ నుబొమలందము - కమలాదళములబోలు - కా
మినికనురెప్పలుహా ।యీ। తిలపుష్పమునమించు - తెగువానాశికమైతె -
మలనొప్పగ మధరంబులవర్ణింపగనాతరమే ।యీ। శ్రీకారంబులబోలు
చెలియాశ్రోత్రములందము - శంఖంబును విదళించెడిజలజాక్షికంటమునూ
।యీ। కలికీసరకుచములు బంగరుకలశంబులమించును - అలివేణి తోయజ
తెను - అరటిస్తంభంబులెహా ।యీ। అరయగయీసుందరమును - అవ
నిలోనెందునగలదే - సురవరఖేచరకిన్నర - గరుడోరగకన్యయొకో ।యీ।
పుల్లమురంజిల్లెన్నుయీ పల్లవముఖినేజూడగ యెల్లయునేతెటపాడగు మల్లి

శ్వరు మహిమలు కా ।ఎవా।

వ॥ అని యిటుల వర్ణించుచు భద్రావతింజేరబోయి ధ్యానము చున్నాడు.

భా-దరువు-రూపకం.

ఈ పార్వతి దాన వేసి - వెందూరుతపము ।ఈ। నిప్పాటిల్లగ జేయు నీవనముంచును ।ఈ। తలిదండ్రులెవ్వరోవా - తరలాక్షి చెప్పవే ।త। కులమే దిక్కెళ్లు యేది కోమాలిగా త్రిపో ।కు। ఎంత మాన్యాంబులో - యేమి యునువా విశా ।ఎం। దండిస్మృగముల బాచి - గుండె తో జడియక ।దం। మగని చెలిక నాతో - మాటాడ వేలనే - వకుళా గురయే దవస్థోసును - వనజాక్షి చెప్పవే ।వ। ధరణి యెల్లఈశ్వ నేలు భవ సాంగు పాక్షిగా ।భ। పరమానందము దోప - పరికింతు నుజూడగా ।ప।

వ॥ యిటులనుచున్న భావనఋషి పలుకులు విని భద్రావతి కన్నులు దెరచి మహాకోపంబున యేమనుచున్నది.

భావనఋషికి భద్రావతికి వాదం దరువు రూపకం

భ॥ జోరాసీ వెవ్వడవు నన్నంట రాకుమురా। కూరరాసి చంపు మాటలు కూయుచున్నావురా ।జో।

భా॥ క్రూరుడగాను యేమని - శూరుడ వినగదే - కూరిమి నిన్నుజూచి కోరిక గలిగెనే ।క్రూ।

భ॥ బోటులతోడనిట్లు - పోషిమి బల్కుటా - పాటిగా దందురిలలో పారిపొమ్మిక్కడా ।బో।

భా॥ నీ చక్కదనము జూచి - నే గోరి యుంటినే - వాచాదోషంబు తేల విడిగా వన్నెలవే ।నీ।

భ॥ మహాత్మనా దుష్టపమా - భంగంబు జేసితా - కాష్టమువలె నిన్ను చేతము - శాపంబు బెట్టెదగా ।మ।

భా॥ శాపంబు బెట్టితేమి జడిసేననుకొంటివా - మహాత్ముడనుచు నీవు బలికేవు మగువా ।శా।

భ॥ యింతటి వీరుడవ్వనీ - వెవ్వరో చెప్పుడీ - చింతకీటు రాక నీదు చరితంబు నుడువుడీ ।యిం।

భా॥ పల్లవాధరి యుప్పలపల్లి యెల్ల యేలు - మల్లికార్జునిసాక్షిగ

మరిగోరెదాను నేలు ।వ।



పాదం వర్ణం ఆట.

భా। సుందరీమణినీమువాక్కులకు - మోదమొందితినదినీ చింతలకూ ।సుందరి।

భ। ముందూదెల్పుమానీదూచరితమూ - మందబుద్ధీ చెమాటలాడకుమా ।ముం।

భా। భామవినవెనే భావనరుషినీ - పేరిమ బూనిగన్నేలుమంటీనీ।

భ। నామనోహరనీ వెవచ్చితివా - సోమసతుసూర్యసుతనింపు బోవా ।నా।

భా। సరసిజాక్షీ రోయిపుడన్న మాట - మరలబలూక ముగ్ధింపూనీనోటా ।స।

భ। భానుతనయాను భ్రహ్మావక్షిని - వనజలోచననిన్నే గోరితినీ ।భా

భా। స్సూర్యసుతవంచు నే దెలియకాను - చర్యబూనీతిత్వుమింపుమికను ।సు।

భ। స్వామీ యేలామీకనుమానమూను - నామనంబుననినుగోరినాను ।స్వా।

భా। అతివయీమాటతగ దేమీనాక్షి - హితవుగాదెవెల్లయ్యే పోషసాక్షి ।అ।

వ। ఇటుల భామనరుషి పలుకులకు నులికిపడి భద్రావతీదేవి యేమ

సుచున్నది.

వాదం ఆట.

భ॥ దయజూడుడిక నాపై దండమర్పించెద ప్రాణనాథ - వేగ నయమూగమీరలు నను పెండ్లియాడూడి ప్రాణనాథ

భా॥ నాథాయనుచు నీవు నను బిల్వదగ దేవో - భానుపుత్రి - నీ ప్రభేదమెరుంగవు వేదవిప్రుజుడనే - భానుపుత్రి.

భ॥ బహునాళ్ళుండినీ భ్రాంతితగిలియుంటి ప్రాణనాథ - నీవు బాహుబలుడవంచు పరగనేగోరితి ప్రాణనాథ

భా॥ ఘనగుణావతి నీవు వరుసదెలియలేవు - భానుపుత్రి - నే భూసురుడను శయ్య పొత్తుతగదు నీకు - భానుపుత్రి

భ॥ ఘనభూసురుడనంచు కఠినంబు బల్కకు - ప్రాణనాథ - నీవు అనలపుత్రుడవట్లు ఆమాటలికమాను - ప్రాణనాథ

భా॥ వనజాక్షి నీకిట్టి వరుసెవరు జల్పిరే - భానుపుత్రి - నన్ను అనలపుత్రుడవంచు అతివా రొబలికెవు భానుపుత్రి.

భ॥ నారదుండు మున్ను నాతోడబలికెను - ప్రాణనాథ నీవు మూడు తేజముగల్ల మగడు భావనుడంచు ప్రాణనాథ

భా॥ ఆలాగయిన నాకు ఆనందమాయెను - భానుపుత్రి - నేడు యిలలో వెల్లియనేలు యీశూనిసాక్షిగ - భానుపుత్రి

వ॥ అని యిటుల భావనరుషి సంతోషపడిన భద్రావతీదేవి వికసితవదనారవిందయై యేమనుచున్నది.

వాదం రూపకం.

భ॥ ప్రాణేశ నేడు నాదు భాగ్యమేమందుగా - నా ణెంబుతోడ మీరిట నరుగూదెంచుటచే ।ప్రా।

భా॥ వనజాయతాక్షినీదు - వాంఛ జెల్లెనుగా - పసవ శిబిప్రుహస్తదేదు మనలనుగూర్చెగా ।వ

భ॥ గూర్చినందుమాకుపొంజూ - గూడ వెండనాకరి - వాద్యాకొజలనుమిమ్మి వల్ల రాజు బారికీ ।గూ॥

భా॥ అతురత జెందుటేల - అతిహారొవినగదే - కాంతమతి పెండ్లియెనవెనుక సుఖయింతమే ।అ।

భ॥ ఆసింది యుంటినిరా కైనట్లనబోతేటీ - వోసుగుణావర్యనా మువాం
ఛలుదీర్చుడీ ।ఆ।

భా। తరుణినీవిటులబలుక - తగదందురెల్లరూ - పురుషులుబలమి జే
యరూ - పాలటికిజెల్లదూ ।త।

భ। అటులయితె ప్రాణనాథ అనజాలనేటికీ - తటతూనబోదమిక
వగాతండ్రిసన్నిధికీ ।అ।

భా। మగువా నీతల్లిదండ్రులు మరియేమానందుతో - తిగులాగలి
గేనుసూడు - ధనమణిపుత్రిరో ।మ।

భ। జననిజనకులయాజ్ఞ సమ్మతిగయికొని - ఘనమైనవ్రతము
స్త్రీకై గడపుచునుంటిని ।జ।

భా॥ మోదమాయెనునాడు - మదిసంతసిల్లెగా - పోదాముపదవే
యెల్లయపోషూనినమ్మికా ।మో।

వ। అని యిటుల భద్రావతీదేవి భావనరుషిం దోడ్కొని తన జన
నీజనకుల వద్దికిజేరంబోయి వారలకు వందనంబులాచరించిన సూర్యభగ
వానుడు వారలనాశీర్వదించి భావనరుషిం యాలింగనంబొనర్చి యేమ
నుచున్నాడు.

సూర్యునికి భావనరుషికి ఛాయకు భద్రావతికి

వాదం దర్వు ఆట

సూ। భావనరుషినీమబంధూవులెల్ల - క్షేమంగనున్నారె జగతీవిలసి
ల్లా ।భా।

భా। స్వామీమీకృపచేత - సర్వజనములు - క్షేమంగనున్నారు
చెన్నొందగాను ।స్వా॥

భా। నీవుగోరినకోర్కె - నేడూఫలించే - మావంశమునకీర్తి మర్తి
మారిహో చెప్పు ।నీ॥

భ। జననీనన్నిటుగొప్ప జేయుటతగదే - జనకానీకృపగాని - జేసి
నదేమె ।జ॥

సూ। మాచిన్నసుతనిన్ను మరిపెండ్లియాడ - యోచించియుండేను
చెప్పంగవలయూ ।మా।

భా। మీరుచెప్పినయట్లు - మేదీనియందూ - పరిణయము డుదు -

భామినీనీయమ |మీ|

భా॥ నాముద్దుబాలతో సవమోహనాంగి - నామీదిప్రేమాలున తీవమరువకుమీ |నా|

భ| జననీతోసీవిట్లుచింతిల్లుటేలా - మనమూననిన్నెపుడుమరువాగ జాల |జ|

సూ॥ వుల్లమలర బ్రాహ్మణులబిలుపింతూ - రెల్లయ్యానేలేటియిగా శూనిదలతూ |వు|

సూ-వ| వరే సేవకా తక్షణంబునబోయి బ్రాహ్మణోత్తముల నిచ్చటికి బిలచుకొనిరమ్ము

సే-వ| చిత్తము అలాగే నటిత్వరితంబున బోత్తాన్ని అని యిటుబ బ్రాహ్మణుల బిలిపించిన యీబ్రాహ్మణోత్తములు సూర్యునకు వందనం బాచరించి యేమనుచున్నారు.

బ్రాహ్మణులకు సూర్యునకు వాదం అట

బ్రా॥ ఏందుకొరకు మమ్ము సిటు పిల్చియుంటిరో సూర్యదేవా - మీరు సందేహమునుమాని పరసూనదెల్పాడి సూర్యదేవా

సూ| నాచిన్నితనయుడు నదూ మొప్పయినాడు - విప్రవర్యా - పెళ్లి యోచించియుంటిని యుద్వాహమును సేయు - విప్రవర్య

బ్రా॥ వరునెవ్వనినినీవు వరునినియమించితివి సూర్యదేవా - అట్టి వరునీనామంబేమో వరుసాతో దెల్పాడు సూర్యదేవా

సూ॥ భావనరుషియుండు - మార్కండసుతుడయ్యె విప్రవర్యా - అట్టినవయువ్వనునకిక నాభద్రావతినిత్తు విప్రవర్యా.

బ్రా॥ అలాగయినసాకు ఆనందమాయెను - సూర్యదేవా - మీరు యేలాయోచించేరు - యీవేళమంచిది సూర్యదేవా

సూ॥ చాలసంతోషంబు సమకూర్తుపెండిలి - విప్రవర్యా పెండ్లి యిలలోనెల్లయనేలు యీశూనిసాక్షిగ - విప్రవర్యా

వ॥ యీరీతి బ్రాహ్మణుండు వచించిన ప్రభాకరుండు మంచి భావనరుషికిన్ని భద్రావతికిన్ని శుభముహూర్తంబున వివాహము జరు ట మెటువలెను.

బ్రా-శ్లో॥ తదేవలగ్నం సుదినంతదేవ • తారాబలం చంద్రబలం

తదేవ ౹ విద్యాబలం దైవబలంతదేవలక్ష్మీపతేతేంఘ్రి యుగంస్మరామి॥

శ్లో॥ శ్రీరామపత్నీ ౹ జనకస్యపుత్రీ ౹ సీతాంగనాసుందర కోమలాంగీ ౹ భూ[illegible]జాతా - భువనయికమాతా - వధూవరాభ్యాంవరదాభవంతు [illegible]

వ॥ ఇట్లుల వివాహంబు గావించిన నవవధూవరులు పెద్దలగువారలం దరికి దండప్రణామంబు లాచరించుటయు [illegible] [illegible] వారల నాశీర్వదించిరట యటుపిదప

[illegible] వప్పగించుట [illegible]

[illegible] ఎహా[illegible] - వర్వెందుము[illegible] [illegible]

[illegible] మదిగలు[illegible]-ఘనమదీతల పోసిక[illegible] [illegible]

భా॥ [illegible] యీకన్నె బెంచితిమీ - వన్నెమీరగనీవు మన్నించి కావు॥

భా॥ జననిజనకుల ప్రేమ చేత బెంచినరూ - ఘనముగారక్షింతువన జలోచనినీ-

సూ॥ తప్పకోపముసేయ తగకోపపడకురూ - వొప్పులాకుప్పయిది వోర్చుకొమ్మికనూ.

భా॥ మామయ్యవినుమయ్యనీ[illegible]నీమణిశనీ - నాముదీరంజిల్ల సతి ప్రేమజూతు

సూ॥ మల్లికార్జునినిసేవ మరువకుడిమీరు - మెల్లయ్యపోసుడని యిలదలప్పుడికను.

వ॥ ఇట్లుల భద్రావతిని వప్పగించి సూర్యుండును ఛాయాదేవియున్ను నవదూళరుల నాశీర్వదించి వెడలిపోవ భద్రావతింజూచి భావనరుషి చిరునగవుతో యేమనుచున్నాడు.

భావనరుషికి భద్రావతికి వాదం ఆట

భా॥ పరమేశ్వరునువారియు ఫలముఫలించెను - ప్రాణసఖి - మనకుపరిణయమయ్యెను భాసిల్లెనామది ప్రాణసఖి.

భ॥ నాకోర్కె ఫలియించె నవమోహనాకార - ప్రాణనాథ మీరు





చెక్కనుడి వెవిరాకుశరణు సమర్పింతు - ప్రాణనాథ

భా॥ మగువారోసేనింక మాతుబారికినోర్వ - ప్రాణసఖి - నీవు యిషుసంటునవాతోను యింపూగగూడావె ప్రాణసఖి

భ॥ అందాకుమీమది సందేహపడపద్దు - ప్రాణనాథ-వోయిందూసమాకార యిందూజేరగరమ్మా - ప్రాణనాథ

భా॥ బింబాధరోష్ఠి నీపెదవితేనియలొలుక - ప్రాణసఖి - చాలిసంబరమున నొక్క చుంబానమివ్వావె - ప్రాణసఖి.

భ॥ అత్తరుపన్నీరు అరుదూగజల్లెద ప్రాణనాథ - నాకుచిత్తజుకేళినికోషుగించుబదసేయు ప్రాణనాథ

భా॥ ఆలాగెననుగూడి అతివసూఖింతునె - ప్రాణసఖి నేడు యిలలోయెల్లయనేలు యీశూనిసాక్షిగ-ప్రాణసఖి

గీ॥ ఇనసుతయుభావనర్షి యింపుగాను • చాలసంతోషమొందగా
సద్యోగర్భ • ముంచుసూటొక్క కొడుకులు మానధనులు • నుద్భ
వించరిజగమెల్ల నుల్లసిల్ల.

వ॥ ఇటులభావనఋషికిభద్రావతికియుందుసూటొక్కపుత్రులుదుద్భవించి వారలు జననీజనకుల ఆజ్ఞను శిరసావహించి కనులతంతుపులనలన కెడుచిత్ర విచిత్రములగు వస్త్రంబులుగల్పించి యెల్లలోకంబులకు పంచిపెట్టి దేవతలచేత దివ్యవరంబులందబడసి సంతోషంబున కాలముగడుపుచుండి

తఱువాత

గీ॥ పద్మతంతువుచే వారు పలువిధముల ♦ వస్త్రములకల్పనము జేసి వ
సుధనుండు ♦ వారివారికినొసగుట వలనభువిని ♦ పద్మశాలీయులని
పేరుబరగిరిలను.

మంగళహారతి ఆట.

మంగళంభావనఋషివర్యా - మహామేరుధయిర్యా - మంగళంమా
ర్కండతనయా - మంగళంభద్రావతీప్రియ - మంగళం సుగుణావిధేయా -
సంగరంబూనంగదైత్య - పుంగవులగెల్చినవారలు ॥మం॥ నిందువేసుకము
దినిగయితేర - మీరాజవరుడగుమార్కండమునికులచంద్రమదినూరా - మా
డయుగములాలంద కీర్తిగాసి - మోదమునవడసీయునిప్పుడు - గామయాశ
లికాళ్ళమందున - సురిగవస్త్రములిచ్చువారలు ॥మం॥ చల్లగనుదీవెనలు
మాకిమ్మా - భాగయ్యదాసుని - పుల్లమలరగనేలుమికనుమ్మా - కొల్లలు
గసిరులిచ్చికావుము - కోరికలరగమహినియిప్పలపల్లిబాలయసూనుడగు
యా - మెల్లయ్యాఖ్యుని నేవుమీరక ॥మం॥

ఫలశ్రుతి

క॥ ఈకథనెవ్వరువిన్నను ♦ ప్రాకటముగనాడమరియుపఠనమొనర్పిన ♦
లోకేశుడొసగుశుభముల ♦ నేకములనిడలచునాడ నేర్పడమదిలో

కవి అభిప్రాయము

సీ॥ చదువనైతియేను ఛాందసాగమములు ♦ అరయలేనొకింత నెయ్యర
మైన ♦ తప్పులున్నమీరు తనయునివలెన్నెంచి ♦ దిద్దరయ్యమీరు
ధీరవరులు.

గద్య

ఇది వైశ్యకులపాథోనాథ సుధాకర పునిగిళ్ల గోత్ర శ్రీద్భక శాస్త్ర

శాలవంశ ప్రదీపక వీరన్న జ్యేష్టపుత్ర రాజమ్మాంబగర్భ

తనూభవ సుగ్రీవవిజయ మార్కండేయ మత్స్యేం

ద్రనాథ యిత్యాదిగ్రంథరచన భాగధేయ

సకలసుజనవిధేయ బాగయ్య నా

మధేయునిచే రచియింపం

బడిన భావనరుషి

చరిత్రంబనుయు

శుగానము

సంపూర్ణము

శ్రీశ్రీశ్రీ

ప్రమోదూతనామ సం॥ వైశాఖ బ॥ 2 మంగళవారము.

కొండా వీరయ్యగారి ప్రిన్టరు ముద్రాక్షరశాల, సికింద్రాబాద్.

ప్రకటన

—:o:—

ఈక్రింద నుదహరించిన గ్రంధములు శ్రీ. బాలాజీదాసు గారివి మా వద్ద దొరుకును.

1	కుశలవ విజయం	రు. 0-10-0
2	గయోపాఖ్యానము	0- 8-0
3	ప్రియంవద చరిత్రము	0- 8-0
4	జయప్రద లేక పురూరవ	0- 8-0
5	త్రైశంకువిజయము	0- 8-0
6	నలచరిత్ర	0- 8-0
7	సీతాకళ్యాణము	0- 8-0
8	రుక్మాంగద లేక యేకాదశీ మాహాత్మ్యము	0- 8-0
9	ద్రౌపదీ మానసంరక్షణము	0- 8-0
10	దయాకర విజయము	0- 6-0
11	సూరదాసు చరిత్రము	0- 6-0
12	పురందరదాసు చరిత్రము	0- 6-0
13	కర్ణానందదాయిని (పద్యములు)	0- 6-0
14	హరికథేతిహాసమంజరి మొదటిభాగం[పద్యములు]	0- 6-0
15	డిటో 2 వ భాగం [కీర్తనలు]	0- 6-0
16	కుచేలోపాఖ్యానము	0- 6-0
17	రామదాసుచరిత్ర చల్లా రామలింగయ్యగారి విరచితము	0- 6-0
18	శశిరేఖా పరిణయము (హరికథ)	0- 8-0
19	భామినీవిలాసము (పద్యములు) బులుసు పాపయ్యశాస్త్రి	0- 4-0
20	వసంతయామినీ స్వప్నము [నాటకము] డిట్టో	0-12-0
21	సావిత్రి ఆ॥ నా॥ దాసుగారి విరచితము	0-12-0
22	మార్కండేయవిలాసము చె॥ బా॥ విరచితము	0- 8-0
23	మత్స్యేంద్రనాథచరిత్రము చె॥ బా॥ విరచితము	0- 8-0

కొండా శంకరయ్య సికింద్రాబాద్ బుక్ డిపో
మహంకాళీవీధి, సికింద్రాబాద్.